సవరణాత్మక బోధనా కార్యక్రమం

బడి ఈడు కలిగిన పిల్లలందరిని బడిలో చేర్చడం వారికి గుణాత్మక విద్యనందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యసాధనకోసం ప్రభుత్వాలు పాఠశాలలు నెలకొల్పడం, అదనపు తరగతి గదులు నిర్మించడం, ఉపాధ్యాయులు నియామకం, మౌలిక సదుపాయాలు కల్పించడం, వృత్యంతర శిక్షణలివ్వడం, ఉచిత పుస్తకాలు, సమరూప వస్త్రాలు సరఫరా చేయడం మొదలైనవెన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంటుంది. వీటన్నింటి ద్వారా పిల్లల్లో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించడంకోసం కృషి జరుగుతోంది. ఉపాధ్యాయులు బోధన చేస్తున్నప్పటికి చాలాచోట్ల పిల్లల సామర్థ్యాల సాధనలో ఆశించిన ఫలితాలు రావడం లేదని NAS. SLAS, ASS మొదలైన సర్వేలు ఫలితాలు తెలియజేస్తున్నాయి. ఐదో తరగతి పిల్లలు కూడా సొంతంగా చదివి అర్థంచేసుకోలేక పోతున్నారనీ కనీసం రెండో తరగతి సామర్థ్యాలు కూడా లేవనే నిజాలు అంగీకరించక తప్పనిస్థితి. ఈ పరిస్థితులకు కారణాలను విశ్లేషించినపుడు ఏ తరగతికి ఆ తరగతిలో బాధ్యత తీసుకోకపోవడం, కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం వంటివి కూడా రాకపోవడమనేది ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. వీటిని సాధించడం పట్ల దృష్టిసారించడం తక్షణ అవసరం. అని MHRD, NITI Ayog సంస్థలు పేర్కొంటున్నాయి. విద్యారంగంలో గుణాత్మక సూచికలను రూపొందించే సందర్భంలో పిల్లలు పొందవలసిన కనీస సామర్థ్యాలు అంటే అభ్యసన సూచికలు (learning indicators) నిర్ణయించుకోవడం అవసరం అనీ వాటిని సాధించేలా ఉపాధ్యాయులను మొదలు విద్యాశాఖలోని యంత్రాంగం మొత్తం కృషిచేయాలని జాతీయ విద్యాపరిశోధన శిక్షణా సంస్థ నిర్దేశిస్తోంది.

పిల్లలు తరగతికి తగిన సామర్థ్యాలు సాధించుకుండానే పై తరగతులకు పంపుతుండడం వల్ల ఆ తరగతిలోని భావనలు అర్థంచేసుకోవడంలో పిల్లలు విఫలమవుతున్నారు. అందువల్ల వెనుకబడుతున్నారు. దీనిని నివారించడానికి రూపొందిన కార్యక్రమమే సవరణాత్మక బోధన (Remedial Teaching) కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా 9వ తరగుతులలో వివిధ బోధనా విషయాలలో పూర్తిగా వెనుకబడిన D1, D2 గ్రేడు పిల్లలను గుర్తిస్తారు. వారికి ప్రత్యామ్నాయ బోధనా పద్ధతులు పాటిస్తూ తరగతికి నిర్దేశించిన కనీస ప్రమాణాలు సాధింపజేసేందుకు కృషిచేయడం జరుగుతుంది.

కార్యక్రమ లక్ష్యాలు:

* 6 నుండి 10 తరగతులలో తెలుగు, ఇంగ్లీషు, గణితం, విజ్ఞానశాస్త్రాల్లో పూర్తిగా వెనుకబడిన (D1, D2 గ్రేడు) పిల్లలను గుర్తించడం.
* వారిలో తరగతికి నిర్దేశించిన కనీస ప్రమాణాలు సాధించడం.
* ప్రత్యేక బోధనాంశాలు రూపొందించి అమలుచేయడం.
* నిర్ణీత వ్యవధిలో (200 పని గంటలు – 100 పనిదినాలలో) పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టి కృషితో D1, D2 గ్రేడు పిల్లలలో తరగతికి నిర్దేశించిన ప్రమాణాల సాధనకు కృషిచేయడం.
* బాహ్య, అంతర్గత పరీక్షల ద్వారా పిల్లల ప్రగతిని మదింపు చేయడం.

పిల్లల ఎంపిక విధానం:

రెమిడియల్ టీచింగ్ కార్యక్రమాన్ని D1, D2 గ్రేడు పిల్లలకు ఉద్దేశించబడినది. 2016 విద్యాసంవత్సరంలో నిర్వహించిన SA1 పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకొని 6 నుండి 9 తరగతులలో ప్రతి పాఠశాలలో తరగతి వారీగా D1, D2 గ్రేడు పొందిన పిల్లలను విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరచిన సమాచారం ఆధారంగా గుర్తించాలి.

కార్యక్రమం అమలు విధానం:

* సవరణాత్మక బోధనా కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 6 నుండి 9వ తరగతి చదువుతున్న D1, D2 గ్రేడు పిల్లలను ఉద్దేశించబడినది.
* సవరణాత్మక బోధనా కార్యక్రమంలో భాగంగా తెలుగు, ఇంగ్లీషు, గణితం, విజ్ఞానశాస్త్రాల్లో బోధన జరుగుతుంది.

* తప్పని సరిగా సాధించాల్సిన ప్రమాణాలు గుర్తించి వాటిని పిల్లల్లో పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళికను అమలుచేస్తారు.
* సవరణాత్మక బోధనా కార్యక్రమంలో 200 బోధనా గంటలుంటాయి.
* రోజుకు రెండు గంటల చొప్పున 100 రోజులు కార్యక్రమంగా అమలు జరుగుతుంది.
* ప్రతిరోజూ అరగంట తెలుగు, అరగంట ఇంగ్లీషు, అరగంట గణితం, అరగంట సైన్స్ బోధన జరుగుతుంది.
* పాఠశాలలో రోజువారీ బోధనకు ఆటంకం కలుగకుండా 6, 7, 8 పీరియడ్లు సవరణాత్మక బోధనా కార్యక్రమంలో కేటాయిస్తారు.
* సవరణాత్మక బోధనా కార్యక్రమం డిసెంబర్ 27 నుండి ప్రారంభమౌతుంది. 100 రోజులుపాటు జరుగుతుంది. (పని దినాలు సరిపోని సందర్భంలో మార్చి 2017లో వార్షిక పరీక్షలు పూర్తయిన తరువాత ఏప్రిల్ 24వ తేదీ వరకు రోజులోని మొత్తం గంటలను సరవణాత్మక బోధనకు కేటాయించాలి.
* రాబోయే విద్యాసంవత్సరానికి అవసరమైన విద్యాప్రమాణాలను పిల్లల్లో పెంపొందించడాన్ని సవాలుగా తీసుకొని 100 పనిదినాలను నిర్వహించాలి.
* 6 నుండి 9 తరగతులలో గుర్తించిన D1, D2 గ్రేడు పిల్లలను రెండు సమూహాలుగా చేస్తారు. 6, 7 తరగతుల పిల్లలు మొదటి సమూహంగానూ, 8,9 తరగుల పిల్లలు రెండో సమూహంగాను పరిగణిస్తారు.
* రెండు సమూహాలకు పాఠశాలలోని ఆయా సబ్జక్టు ఉపాధ్యాయులు బాధ్యత వహించి బోధన చేస్తారు.
* ఉపాధ్యాయులతోపాటుగా 'స్మార్ట్‌టీచర్' ద్వారా కూడా బోధన జరుగుతుంది. తరగతిలో చురుకైన విద్యార్థులను గుర్తించి ఐదు మంది D1, D2 గ్రేడు విద్యార్థులను ఒక జట్టుగా చేసి చురుకైన విద్యార్థికి అప్పగిస్తారు. అతడు స్మార్ట్ టీచర్‌గా వ్యవహరించి తన జట్టు పిల్లలకు బోధన చేస్తాడు.
* ప్రత్యేకంగా రూపొందించిన ఉపాధ్యాయుని కరదీపిక ద్వారా బోధన జరుగుతుంది.
* సవరణాత్మక బోధనా కార్యక్రమంలో ప్రతి వారాంతంలో ఉపాధ్యాయునిచే రూపొందించిన ప్రశ్నాపత్రం ద్వారా పిల్లల ప్రగతిని పరీక్షిస్తారు. అంతర్గత పరీక్ష (6, 12, 18, 24, 31, 37, 43, 49, 56, 62, 68, 74, 81, 87, 93, 99)
* 100 వ రోజు బోధనలో భాగంగా 25వ, 50వ, 75వ, 100వ రోజున అంటే నాలుగుసార్లు ఇతరులు రూపొందించి ప్రశ్నపత్రం ఆధారంగా పరీక్షిస్తారు. ఇది బాహ్యపరీక్ష.
* 100 రోజుల కార్యక్రమంలో 16 సార్లు అంతర్గత పరీక్ష, 4 సార్లు బాహ్యపరీక్ష నిర్వహించబడుతుంది.
* తెలుగు, ఇంగ్లీషు, గణితం, సైన్స్ సబ్జక్టుల్లో ఎంపిక చేసిన ప్రధాన విద్యాప్రమాణాల్లో ఒక్కొక్క సబ్జెక్టులో 10 మార్కులకు అంతర్గత పరీక్ష నిర్వహిస్తారు.

విషయం	విద్యాప్రమాణాలు	మార్కులు
తెలుగు	చదవడం, అర్థంచేసుకోవడం	5
	రాయడం	5
ఇంగ్లీషు	రీడింగ్ కాంప్రెహెన్షన్	5
	రైటింగ్	5
గణితం	సమస్యాసాధన	7
	కారణాలు చెప్పడం	3
సైన్స్	విషయావగాహన	7
	పటనైపుణ్యం	3

* ఇదేవిధంగా సబ్జెక్టుకు 10 మార్కులు చొప్పున మొత్తం 40 మార్కులకు బాహ్యపరీక్ష నిర్వహిస్తారు.

* విద్యార్థివారీగా పొందిన మార్కులను నిర్ధారిత ప్రొఫార్మాలో సి.ఆర్.పి. ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరచాలి.
* సవరణాత్మక బోధనా కార్యక్రమాన్ని స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు.

ఉపాధ్యాయునికి అందించే సహాయం:

* సవరణాత్మక బోధనా కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీషు, గణితం, విజ్ఞానశాస్త్రం ఉపాధ్యాయులకు ప్రత్యేక బోధనా వ్యూహాలపై శిక్షణనిస్తారు.
* సవరణాత్మక బోధనా కార్యక్రమంలో ఉపయోగించవలసిన బోధనాభ్యసన సామగ్రి, కరదీపికలు అందజేస్తారు.
* సవరణాత్మక బోధనా కార్యక్రమంలో నిర్వహించవలసిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను అందజేస్తారు.
* ఆన్‌లైన్‌లో నమోదుచేయుటకు అవసరమైన ధరఖాస్తుల నమూనాలు, విధానం తెలియజేస్తారు.

విద్యార్థులకు అందించే సహాయం:

* పాఠశాల సమయంలో, సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ.
* సవరణాత్మక బోధనాభ్యసనంకోసం వర్క్‌షీట్‌లు, ప్రశ్నపత్రాలు అందజేస్తారు.
* ఉపాధ్యాయుల బోధనతోపాటు తరగతి గది సహాధ్యాయుడు (స్మార్ట్ టీచర్) ద్వారా కూడా నేర్చుకోవడం జరుగుతుంది.

అభ్యసన సామగ్రి:

సవరణాత్మక బోధనా కార్యక్రమంలో D1, D2 గ్రేడు విద్యార్థుల స్థాయిని దృష్టిలో ఉంచుకొని తెలుగు, ఇంగ్లీషు, గణితం, సైన్స్ విషయాల్లో 200 బోధనా గంటలకు అనుగుణంగా అభ్యసన సామగ్రి రూపొందింది. దీనిలో రోజు వారీగా ఏ రోజు ఏ ఏ అంశాలు నేర్చుకోవాలో ఏ ఏ అంశాలు అభ్యాసం చేయాలో వివరంగా ఉంటుంది. అభ్యసన సామగ్రి కృత్యాధార పద్ధతిలో ఏ స్థాయిలుగా ఉంటుంది. 1వ స్థాయి (50 రోజులు), 2వ స్థాయి (25 రోజులు), 3వ స్థాయి స్థానం (25 రోజులు) చొప్పున అభ్యాసంచేయాలి. దీనితోపాటుగా ఈ క్రింది పుస్తకాలను కూడా అభ్యసన సమగ్రిని ఉపయోగించుకోవాలి.

* సి గ్రేడు విద్యార్థుల అభ్యాస దీపిక
* వేసవి బడి మాడ్యూలు
* ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ కరదీపికలు
* పాఠశాల సంసిద్ధత కార్యక్రమం సామగ్రి

బోధనా వ్యూహం:

D1, D2 గ్రేడు విద్యార్థులు సాధారణ తరగతిగది బోధనా వ్యూహం ద్వారా విషయాలను నేర్చుకోలేరు. కాబట్టి వారికోసం ప్రత్యేకంగా రూపొందించిన కృత్యాలను అమలుచేయాలి. విషయాలను నేర్పడానికి వివిధ రకాల వ్యూహాలను పాటించడం ద్వారా సులభంగా నేర్చుకోగలుగుతారు.

* విషయాంశం గురించి పిల్లలతో చర్చించండి.
* మైండ్ మ్యాపింగ్ చేయడం.
* ప్రశ్నించడం, మాట్లాడించడం
* పునరుక్తి చేయించడం
* నల్లబల్లమీద / నోటు పుస్తకంలో రాయించడం
* కీలకపదాలు / వాక్యాలు చదివించడం.

* చిన్న చిన్న పేరాలు చదివించడం
* డిక్టేషన్ రాయడం
* వాక్యనిర్మాణం చేయడం
* జట్లలో చదవించడం
* క్రమానుగతాలు, వరుసల ద్వారా నేర్చుకోవడం

మూల్యాంకనం:

సవరణాత్మక బోధనా కార్యక్రమంలో పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేస్తారు. ఈ మూల్యాంకనం రెండు విధాలుగా వుంటుంది.

1. **అంతర్గత పరీక్ష:** ఇది ఉపాధ్యాయుడు నిర్వహించు పరీక్ష. 100 రోజుల శిక్షణా కార్యక్రమంలో 16 పరీక్షలు అనగా ప్రతి 5 రోజులకు బోధన తరువాత 6వ రోజు పరీక్ష ఉంటుంది. ఇది సాధారణ పరీక్షగా కాకుండా పునఃశ్చరణ రూపంలో ఉంటుంది. (6, 12, 18, 24, 31, 37, 43, 49, 56, 62, 68, 74, 81, 87, 93, 99 రోజులలో)

2. **బాహ్య పరీక్ష:** రాష్ట్రస్థాయిలో రూపొందించిన ప్రశ్నపత్రంతో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ / ఇతర పరిశీలకులు ఈ పరీక్షను నిర్వహిస్తారు. 100 రోజుల శిక్షణా కార్యక్రమంలో మొత్తం నాలుగు సార్లు బాహ్యపరీక్షలు జరుగుతాయి. మొదటి పరీక్ష 26వ రోజున, రెండవ పరీక్ష 51వ రోజున, మూడవ పరీక్ష 76వ రోజున, నాల్గవ పరీక్ష 100 రోజులు పూర్తి కాగానే అదే రోజున పరీక్ష నిర్వహిస్తారు.

పరీక్ష నిర్వహణ అనంతరం పేపర్లు సకాలంలో దిద్ది ఆన్‌లైన్‌లో కంప్యూటరీ కరించాలి. ఈ పరీక్షలలో విద్యార్థులకు పాస్, ఫెయిల్ అన్న విభజన ఉండదు. కేవలం పిల్లల సాధించిన సామర్థ్యాలను గుర్తించడం మాత్రమే ఉంటుంది.

శిక్షణలు:

సవరణాత్మక బోధన కార్యక్రమలను అమలు చేయాలో ఉపాధ్యాయులు, అధికారులకు శిక్షణలివ్వడం అవసరం. ఇందుకోసం కింది శిక్షణా కార్యక్రమాలు అమలుజేస్తాయి.

1. జిల్లా విద్యాదికారులు, డైట్ ప్రిన్సిపాల్, ఉపవిద్యాధికారులు, ఎస్.ఎస్.ఎ. సెక్టోరల్ అధికారులకు శిక్షణ.
2. జిల్లాలో ఒక్కొక్క సబ్జక్టుకు ఒక్కరు చొప్పున (తెలుగు, ఇంగ్లీషు, గణితం, విజ్ఞానశాస్త్రం) ఉపాధ్యాయులకు శిక్షణ.
3. ప్రతి జిల్లాలో డివిజన్ స్థాయిలో (తెలుగు, ఇంగ్లీషు, గణితం, విజ్ఞానశాస్త్రం) ఉపాధ్యాయులకు శిక్షణ.
4. సి.ఆర్.పి. లు, ప్రధానోపాధ్యాయులకు సవరణాత్మక బోధన కార్యక్రమాల పర్యవేక్షణపై టెలీకాన్ఫరెన్స్‌ద్వారా శిక్షణ.

ఆన్‌లైన్ నమోదు:

బాహ్య, అంతర పరీక్షలలో పిల్లలు పొందిన మార్కులను నిర్ధారిత ప్రొఫార్మాలో ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి. క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ ఆన్‌లైన్ నమోదుకు బాధ్యవహిస్తారు. మండల విద్యాధికారి నమోదు విధానాన్ని పర్యవేక్షిస్తారు. ఆన్‌లైన్ నమోదు సమూనాలు పరిశీలించాలి.

ఉపాధ్యాయుని రిజిష్టర్లు:

సవరణాత్మక బోధనా కార్యక్రమం అమలులో పిల్లలు ప్రగతిని నమోదుచేయడం అవసరం. ఇందుకోసం 6,7 తరగతుల సమూహానికి ఒక రిజిష్టరు, 8, 9 తరగతుల సమూహానికి ఒక రిజిష్టరు నిర్వహించాలి. రిజిష్టరులో విద్యార్థి ఏ ఏ సబ్జక్టులలో ఏ ఏ అంశాల్లో ఎన్ని మార్కులు పొందాలో నమోదుచేయాలి.

క్రం.సం.	విద్యార్థి పేరు	తెలుగు			ఇంగ్లీషు			గణితం			విజ్ఞానశాస్త్రం		
		1	2	మొత్తం	1	2	మొత్తం	1	2	మొత్తం	1	2	మొత్తం

సవరణాత్మక బోధనా కార్యక్రమం
ఆన్‌లైన్ నమోదు ఫార్మాట్ నమూనా
2016-17

పాఠశాల పేరు:

యు డైస్ కోడ్:

గ్రామం: మండలం: జిల్లా:

స్థాయి: 6, 7 తరగతులు / 8,9 తరగతులు

పరీక్ష రకం: అంతర్గత / బాహ్య

పరీక్ష సంఖ్య:

క్రం.సం.	విద్యార్థి పేరు	తెలుగు			ఇంగ్లీషు			గణితం			విజ్ఞానశాస్త్రం		
		1	2	మొత్తం	1	2	మొత్తం	1	2	మొత్తం	1	2	మొత్తం

సూచన:

తెలుగులో 1 - చదవడం - అర్థంచేసుకోవడం
2 - రాయడం

ఇంగ్లీషు 1 - Reading with Understanding
2 - Writing

గణితం 1 - సమస్యాసాధన
2 - కారణాలు చెప్పడం

విజ్ఞానశాస్త్రం 1 - విషయావగాహన
2. - పటనైపుణ్యం

పర్యవేక్షణ:

సవరణాత్మక బోధనకోసం గుర్తించిన D_1, D_2 విద్యార్థుల అభ్యసన స్థాయిలు మెరుగుపడిందీ లేనిదీ తెల్సుకునేందుకు. సహకారం అందించేందుకు వివిధ స్థాయిల్లో చెక్‌లిస్ట్ ఆధారంగా పర్యవేక్షించాల్సి వుంటుంది.

ఎప్పుడు చేయాలి: ప్రతి క్వార్టర్‌లో పర్యవేక్షించాలి.

మొదటి క్వార్టర్‌లో (25 రోజులలోపు) ఒకసారి

రెండవ క్వార్టర్‌లో (50 రోజులలోపు) ఒకసారి

మూడవ క్వార్టర్‌లో (75 రోజులలో) ఒక సారి

నాల్గవ క్వార్టర్‌లో (100 రోజులలోపు) ఒక సారి పర్యవేక్షించాలి.

ఎవరు చేయాలి: రాష్ట్రస్థాయి అధికారులు/ జిల్లా/ మండల / క్లస్టర్‌స్థాయి అధికారులు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి. నివేదికలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి.

సమీక్షలు:- పాఠశాల స్థాయిలో - H.M, స్కూల్ కాంప్లెక్స్ (క్లస్టర్) స్థాయిలో - SCHM, CRP, మండల స్థాయిలో - MEO, జిల్లా స్థాయిలో- DEO, Dy.E.O, SSA అధికారులు, రాష్ట్రస్థాయిలో - రాష్ట్రస్థాయి విద్యాధికారులు నిర్దేశిత ప్రొఫార్మాతో సమీక్షిస్తారు. పిల్లల అభ్యసన స్థాయిని ఆన్‌లైన్ సమాచారం ఆధారంగా సమీక్షిస్తారు.

ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణ - సమీక్ష:

స్థానిక పాఠాశాల ఉపాధ్యాయులతో ప్రతి శనివారం సమీక్ష నిర్వహించుకోవాలి. తెలుగు, ఇంగ్లీషు, గణిత, విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి D_2 స్థాయి విద్యార్థుల్ని తరగతికి నిర్దేశించిన సామర్థ్యాల స్థాయికి తెచ్చేందుకు లక్ష్యాన్ని ఏర్పరచుకొని సమీక్షా సమావేశంలోని అంశాల్ని రికార్డు చేయాలి. సవరణాత్మక బోధనా కార్యక్రమం ఏ ఒక్క ఉపాధ్యాయునికి కాకుండా ఉమ్మడి బాధ్యతతో పనిచేసేలా ప్రధానోపాధ్యాయుడు తన సమీక్షలో సూచించాలి, చర్యలు తీసుకోవాలి. నిర్ణీత ప్రొఫార్మాలలో సమాచారాన్ని పై అధికారులకు పంపాలి.

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు క్లస్టర్ CRP ల పర్యవేక్షణ - సమీక్ష:

క్లస్టర్ స్థాయిలోని పాఠశాలలన్నింటిని నెలకొకసారి సందర్శించి నివేదికల్ని తయారు చేసుకోవాలి. క్లస్టర్ CRP సహకారంతో సమాచారాన్ని క్రోడీకరించి ఏ పాఠశాల స్థాయి ఎలా వుందో గమనించుకోవాలి. ఏ స్కూల్‌లో కార్యక్రమం అమలు జరుగుతున్న విధానం ఎలా ఉందో గుర్తించి SMC సభ్యులు, తల్లిదండ్రులకు తెలియజేయాలి. వారి సహకారంతో కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలి. అభ్యసన కృత్యాలు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో తరచుగా పర్యవేక్షించి సమీక్షలో చర్చించాలి. క్లస్టర్ CRP ల సహకారంతో పిల్లల అభ్యసన సామర్థ్యాల సాధన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరించాలి. సమీక్షల్లో చర్చించాలి.

మండల విద్యాధికారుల పర్యవేక్షణ - సమీక్ష:

మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రతి క్వార్టర్ స్థాయి పరీక్షలు (25 రోజులు పరీక్ష తర్వాత) అనంతరం సమీక్షలు నిర్వహించుకోవాలి. D_1, D_2 స్థాయి విద్యార్థులకు విద్యనందించుటలో ఎదురైన సమస్యలను పరిష్కరించుటకు సహకరించాలి. నెలకొకసారి మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్ని సందర్శించి సవరణాత్మక బోధనా కార్యక్రమం జరుగుతున్న విధానాన్ని పరిశీలించాలి. సమీక్షా సమావేశాల్లో చర్చించాలి. 100 రోజుల D_1, D_2 స్థాయి విద్యార్థుల అభ్యసనాభివృద్ధిలో ఎంత మేరకు స్థాయి పెరుగుదల జరుగుచున్నదీ నిరంతరం పర్యవేక్షించుకోవాలి.

DIET లెక్చరర్స్ / SSA సెక్టోరల్ అధికారులు మరియు ఉప విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ – సమీక్ష:

తమ పరిధిలో గల పాఠశాలల్ని సందర్శించి పర్యవేక్షించిన అనంతరము మండలము/మున్సిపాలిటీలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల స్థాయిలో సమీక్షా సమావేశము నిర్వహించాలి. తాము సందర్శించిన పాఠసాలల పని తీరును మెరుగు పర్చుకొనుటకు సూచనలు, సలహాలివ్వాలి. D_1, D_2 స్థాయి విద్యార్థుల కోసం నిర్వహించబడిన స్థాయి పరీక్షల ఫలితాలపై చర్చజరపాలి. ఎదురైన సమస్యలకి పరిష్కారాల్ని సూచించాలి. ఉప విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని విద్యాధికారుల, ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన, సమీక్షా సమావేశములలో అందిన నివేదికలను క్రోడీకరించి జిల్లా విద్యా శాఖఅధికారి గారికి అందజేయాలి. నివేదికల్ని కంప్యూటరీ కరించాలి. కనీసం నెలలో 10 పాఠశాలల్ని సందర్శించాలి.

జిల్లా విద్యాధికారుల పర్యవేక్షణ – సమీక్ష:

జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, ఉపవిద్యాశాఖ అధికారులు, ఎస్.ఎస్.ఎ. అధికారులు, డైట్ అధ్యాపకులతో సవరణాత్మక బోధన కార్యక్రమంపై నెలకొకసారి సమీక్షించాలి. నెలలో కనీసం 10 పాఠశాలల్ని సందర్శించాలి. విద్యార్థుల్లో D_1, D_2 స్థాయి నుండి విద్యాభివృద్ధి స్థాయిని పెంచుకోగల్గుతున్నారో లేదో సందర్శించినప్పుడు పరీక్షించాలి. ప్రధానోపాధ్యాయుల, మండల విద్యాధికారుల పని తీరును, కార్యక్రమము సజావుగా నిర్వహించబడుచున్నది లేనిది పర్యవేక్షించి జిల్లా స్థాయిలో సమీక్షా సమావేశాల్ని నిర్వహించాలి. కార్యక్రమం నిర్వహణ సజావుగా నిర్వహించుటకు గానుతగు సూచనలు, సలహాలు, అనుభవాలు; విజయగాథలు ప్రధానోపాధ్యాయులు నుండి, విద్యాధికారుల నుండి సేకరించి అందరికీ అందజేయాలి. సమీక్షా సమావేసాల్లో పరీక్షల నిర్వహణ, ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరణ గురించి సమీక్షించాలి.

రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణ – సమీక్ష: APSCERT, విద్యాశాఖ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో పర్యవేక్షించి పాఠశాలల్లో D_1, D_2 స్థాయి విద్యార్థులకు అభ్యసన కృత్యాల ద్వారా అభ్యసన జరుగుతున్న విధానం, స్థాయిలను అభివృద్ధి పరుస్తున్నారో లేదో గమనించాలి. D_1, D_2 విద్యార్థులఅభ్యసన స్థాయి మెరుగుదలను పరీక్షించాలి. ప్రతి స్థాయి పరీక్షల్ని నిర్వహించారో లేదో ఏ మేరకు స్థాయి అభివృద్ధి పర్చుకున్నారో గమనించాలి. జిల్లాస్థాయిలో అధికారులతో మండల విద్యాధికారులతోను సమీక్షాసమావేశాలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు పాటించునట్లు చేయాలి. D_1, D_2 స్థాయి విద్యార్థులు అభ్యసన స్థాయిలు మెరుగుపర్చుకొని తరగతికి నిర్దేశించిన సామర్థ్యాలు పొందేందుకు సూచనలివ్వాలి.

సమీక్షా సమావేశాలు:

క్ర.సం.	సమీక్షించే అధికారి	సమీక్షాసమావేశ అవధి	హాజరు కావలసిన వారు.
1.	పాఠశాల ప్రధానోపాధ్యాయుడు	ప్రతి శనివారం	పాఠశాల ఉపాధ్యాయుడు
2.	మండల విధ్యాధికారి	నెలకొకసారి	ప్రధానోపాధ్యాయులు
3.	జిల్లా విధ్యాధికారి	నెలకొకసారి	మండల విధ్యాధికారులు, డైట్, SSA సెక్టోరల్, Dy.E.O
4.	రాష్ట్రస్థాయి	మొత్తం వ్యవధిలో 2సార్లు	జిల్లా విద్యాధికారులు, డైట్ ప్రిన్సిపాల్స్, SSA PO, Dy.E.O